క్లుప్తంగా

విజేతలకు బహుమతుల ప్రదానం



వెల్దండ: మండలంలోని చెదురుపల్లిలో దసరా పండగా సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ శనివారంతో ముగిసాయి. క్రికెట్ టోర్నమెంట్‌లో చెదురుపల్లి జట్టు మొదటి విజేతగా, పోచమ్మగడ్డతండా జట్టు రెండో విజేతగా నిలిచారు. ఈసందర్భంగా గెలుపొందిన ఇరు జట్లకు షీల్డులతో పాటు నగదును మాజీ ఎంపీపీ వెంకటయ్యగౌడు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, అంజి, మహేష్, ప్రసాద్, శేఖర్, జానీ, రాకేష్‌నాయక్, శివ, సందీప్, రవి, నరేందర్ తదితరులు ఉన్నారు.

మునిగిన పుష్కరఘాట్లు



పెంట్లవెల్లి: కొన్ని రోజుల నుంచి ఎగువ జూరాల ప్రాజెక్ట్ నుంచి లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు శ్రీశైలం ప్రాజెక్ట్‌కు వదలడంతో మండలంలోని మంచాలకట్టలో పుష్కరఘాట్లు పూర్తిగా మునిగింది. ఎన్నో ఏళ్ల తర్వాత కృష్ణానది పుష్కరఘాట్లు మీదుగా ప్రవహిస్తోందని స్థానికులు తెలిపారు. నది ఉధృతి అధికంగా ఉందని చేపల వేటకు వెళ్లొద్దని ఎస్ఐ రామన్‌గౌడ్ కోరారు.

హిందూ ధ్వజం ఆవిష్కరణ



కల్వకుర్తి రూరల్: పట్టణం సమీపంలోని కైలాసం గుట్టపై హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో హిందూ ధ్వజం శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాబోయే రోజులలో సమాజంలోని హిందువులందరూ ఏకం కావాలన్నారు. కైలాసం గుట్ట అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. నాయకులు బావాండ్ల మదు, పురం శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక వ్రతాలు



బిజినేపల్లి: మండలంలోని పాలెం గ్రామ అలివేలుమంగ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సామూహిక వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజాచార్యులు ఆధ్వర్యంలో దంపతులు సామూహిక వ్రతాలు ఆచరించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కరాటేతో ఆత్మవిశ్వాసం



లింగాల: కరాటేతో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని ఎంఈఓ బషీర్ అహ్మద్ అన్నారు. మండల కేంద్రంలో కొన్ని నెలల పాటు బ్లాక్ బెల్టు మాస్టర్ ముఖేష్ ఆధ్వర్యంలో కొనసాగిన కరాటే శిక్షణలో పాల్గొన్న చిన్నారులకు శనివారం బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో ఎల్లో, ఆరెంజ్, గ్రీన్ కరాటే బెల్టులను, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి కరాటే నేర్చుకోవాలన్నారు. విద్యార్థులలో చురుకుదనం, ఆత్మస్థైర్యం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో మాస్టర్ మైండ్ జూనియర్ కళాశాల డైరెక్టర్ రమాదేవి, సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి, కరాటే మాస్టర్లు, ముఖేష్, రవి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కోడేరు: మండల కేంద్రానికి చెందిన ఆది కొమ్ము రాములు అకాల మరణం చెందడంతో బాధిత కుటుంబాన్ని శనివారం మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్‌రావు పరామర్శించారు. ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో జగదీశ్వర్‌రావు, పాండేళ్ల సురేష్, జగన్, కొండ్రావుపల్లి కుర్మయ్య, చామంతి రాజు, ఆదిరాజు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆశలు.. ఆవిరి



గట్టుకాడిపల్లి సమీపంలో అధిక వర్షాలకు పొలం జాలువారి దెబ్బతిన్న పత్తిపంట

- అధిక వర్షాలకు ఆగమాగం
- దిక్కుతోచని స్థితిలో రైతులు

ఉప్పునుంతల: ఈ ఏడాది అధిక వర్షాలకు రైతులు వానాకాలం పంటగా సాగుచేసుకున్న పత్తి, మొక్కజొన్న తదితర పంటలకు పూర్తిగా నష్టం వాటిల్లింది. తడి ఆరకుండ కురుస్తున్న వర్షాలకు పంట నీరుచి చ్చుపట్టి పోయింది. కనీసం పెట్టుబడులు కూడా చేతికి రాని దుస్థితి నెలకొంది. రైతులు పత్తి పంటపై పెట్టుకున్న ఆశలు అడిఆశలయ్యాయి. తెగుళ్లు లేకుండా కాపాడుకుంటు వస్తున్న పంటలకు వరుసగా కురుస్తున్న వర్షాలకు పత్తిపంట దెబ్బతింది. వర్షాల తాకిడి గూడ రాలిపోవడంతోపాటు తెగుళ్ల సోకి మొక్కలు ఎర్రగా మారిపోయాయి. వంపులు, చెరువులు, కుంటలు, కేఎల్ఐ కాలువలకు దిగువన ఉన్న పొలాలు పూర్తిగా జాలుబారి



ఉప్పునుంతల సమీపంలో వర్షాలకు పొలం జాలువారి ఎదుగుదల లేని మొక్కజొన్న పంట

పంట పొలాల్లోనే నీరు ఉబికివస్తుంది. పంట పొలాల నుంచే నీరు జాలువారుతుంది. వానాకాలం పంట పరిస్థితి ఈ విధంగా ఉంటే పొలాల్లో తేమ శాతం అధికంగా ఉండటం, పొలాలు ఆరక పోవడంతో యాసంగిలోను వేరుశెనగ పంట సాగు ప్రశ్నార్థకంగా మారింది. గతేడాది తేమ ఎక్కువగా ఉండి వేరుశెనగ పంటకు నష్టంవాటిల్లి దిగుబడి తగ్గిపోయి రైతులు నష్టపోయారు. ఈ ఏడాది గతేడాదికంటే ఎక్కువగా వర్షాలు పడి పొలాలు జాలు పట్టడంతో పొలాల్లో వేరుశెనగ పంట సాగు చేసుకునే పరిస్థితి లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. మండలంలో రైతులు వానాకాలం పంటగా 23 వేల ఎకరాల్లో పత్తిని సాగుచేయగా వరి పంట 10 వేల ఎకరాల్లో, మొక్కజొన్న 1150 ఎకరాల్లో సాగుచేశారు. వర్షాలకు పత్తి పంట పూర్తిగా నష్టపోగా మొక్కజొన్న పంట మాత్రం పాక్షికంగా దెబ్బతిన్నది. ఈ పరిస్థితిలో ప్రభుత్వం పంటల నష్టంపై సర్వే నిర్వహించి నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

అధిక వర్షాలకు రైతన్న కుదేలు

మండలంలో వర్షాలు సాధారణ వర్షపాతం కంటే అధికంగా నమోదై పంటలను పూర్తిగా దెబ్బతీశాయి. ఈ సంవత్సరం వర్షాకాలం ప్రారంభం నుంచి జూన్ నెలలో సాధారణ వర్షపాతం 72.9 మిల్లీమీటర్లు కాగా 107.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జూలై నెలలో సాధారణ వర్షపాతం 106.2 మిల్లీమీటర్లు కాగా 188.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. అదేవిధంగా ఆగస్టు నెలలో సాధారణ వర్షపాతం 117.7 మిల్లీమీటర్లు నమోదు కావాల్సి ఉండగా 403.1 మిల్లీమీటర్ల వర్షం పడింది. సెప్టెంబర్ నెలలో ఇప్పటివరకు 128.6 మిల్లీమీటర్ల వర్షపడింది. ఆగస్టు నెలలో పడిన అధిక వర్షాలే పంటలకు నష్టం కలిగించాయి.

పెట్టుబడి కూడా రాదు



అధిక వర్షాలకు పత్తి పంటకు పూర్తిగా నష్టం వాటిల్లింది. ఆరు ఎకరాల్లో వేసుకున్న పత్తి పంట పూర్తిగా పాడైపోయింది. రూ. లక్ష వరకు పెట్టుబడిపెట్టాం. మొదట్లో పంట ఎదుగుదల బాగా ఉండటంతో సంతోషపడ్డాం. వరుసగా కురిసిన వర్షాలకు పత్తి పంట పూర్తిస్థాయిలో దెబ్బతింది. పెట్టుబడి కూడా వచ్చేటట్లు లేదు. పొలంలో ఎక్కడా చూసినా జాలునీరు పారుతుంది. ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలి

– ఎంపుల తిర్పతయ్య, రైతు, గట్టుకాడిపల్లి

వర్షాలతో నష్టం



వానాకాలం పంటగా ప్రధానంగా సాగుచేసిన పత్తి పంటకు అధిక వర్షాలతో నష్టం వాటిల్లింది. పొలాలు పూర్తిగా జాలువారిపోయాయి. ప్రభుత్వం ఆదేశిస్తే పంటల నష్టపరిహారం నివేదిక ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. ప్రస్తుతం రైతులు యాసంగి వేరుశెనగ సాగుకోసం పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. జాలువారిన పొలాలు ఆరిన తర్వాత వేరుశెనగను వేసుకోవాలి. నీరు పుష్కలంగా ఉన్నందున రైతులు తొందరపడాల్సిన అవసరం లేదు.

– కొత్త రమేష్ నాయక్, ఏఓ, ఉప్పునుంతల

ఒక్కేసి పువ్వేసి చందమామ



గుండూరులో సద్దుల బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కల్వకుర్తి రూరల్: మండలంలోని గూడూరు గ్రామంలో శనివారం రాత్రి సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరకపూ తీరక్క పూలతో బతుకమ్మలను సిద్ధం చేసి గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద బతుకమ్మ ఆడారు. గ్రామంలోని మహిళలు ఆలయం వద్దకు బతుకమ్మలతో వచ్చారు. అనంతరం గ్రామంలోని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

ఊర్కొండ: మండలం కేంద్రంలో శనివారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మను వివిధ పూలతో అందంగా పేర్చి



ఊర్కొండలో...

అలంకరించారు. మహిళలు బతుకమ్మ పాటలకు అనుగుణంగా ఆడి పాడారు. చిన్నారులు చప్పట్లు కొడుతూ సందడి చేశారు.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

పెంట్లవెల్లి: రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని మండల అధ్యక్షుడు నర్సింహ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల పెంపు, రుణమాఫీ, సన్నబియ్యం తదితర పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా



మాట్లాడుతున్న నర్సింహయాదవ్

ఉన్నారన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామన్‌గౌడ్, నల్లపోతుల గోపాల్, ఎర్రశ్రీను, కోట్ల సురేందర్, నర్సింహనాయుడు, మూలె కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గాదేవి శోభాయాత్ర



కొల్లాపూర్‌లో వరిదేల శమీవృక్షం నుంచి దుర్గాదేవి శోభాయాత్ర

కొల్లాపూర్: దుర్గాదేవి శోభాయాత్రను శనివారం రాత్రి భక్తులు నిర్వహించారు. దేవీ శరన్నరవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలు ముగియడంతో వరిదేల శమీవృక్షం వద్ద చండీహోమం నిర్వహించారు. వాసవీకన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్యులు దుర్గాదేవికి పూజలు చేసి రాత్రి శోభాయాత్ర కనులపండువగా కొనసాగింది. మహిళలు బతుకమ్మలు, కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. విగ్రహాలను సమీప నదిలో నిమజ్జనం చేశారు.

అలరించిన మహారాష్ట్ర బృందం కళా ప్రదర్శనలు

లింగాల: మండల కేంద్రంలోని పాత బజార్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 11 రోజుల పాటు నిర్వహించిన దుర్గామాత ఉత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగిన శోభాయాత్ర కొనసాగింది. అంతకు ముందు దుర్గామాత దగ్గర పూజలందుకున్న పలు వస్తువులకు నిర్వాహకులు వేలం పాట నిర్వహించారు. బతుకమ్మ ఆట పాటలతో, మహారాష్ట్ర బృందం వారిచే కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అన్నప్రసాదం వితరణ

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని తెలుగు వీధిలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద అమ్మవారి వడి బియ్యాన్ని అన్నప్రసాదంగా అందజేశారు.

దుర్గామాత శోభాయాత్ర

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని వాసవి కన్యకా



లింగాలలో దుర్గామాత శోభాయాత్రలో అలరించిన మహారాష్ట్ర బృందం కళా ప్రదర్శనలు

పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారి లడ్డును రూ.82,116కు వీరమల్ల బాలస్వామి వేలం పాటలో కైవసం చేసుకున్నారు. ధనలక్ష్మి దేవి రూపంలో అలంకరించిన చీరకు రూ.1,35,116కు అమరావతి జగదీశ్వర్ దక్కించుకున్నారు. అనంతరం అమ్మవారి ఊరేగింపు కనులపండువగా కొనసాగింది. ఆలయ చైర్మన్ జూలూరు రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి తదితరులు పాల్గొన్నారు.

కోడేరులో..

కోడేరు: మండలంలోని ఉమామహేశ్వరాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దుర్గామాత శోభాయాత్ర నిర్వహించారు. పురవీధుల గుండా భక్తిగీతాలను ఆలపిస్తూ ఊరేగించారు. అనంతరం చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు శివయ్య, సీహెచ్ శ్రీనివాసులు, కోంటి ప్రసాద్, శరత్, నాగరాజు, బాలరాజు,శ్రీను, గీత, భాస్కర్, ప్రణీత్, వెంకట్‌రెడ్డి, అర్చకులు శివయ్య తదితరులు పాల్గొన్నారు.



లడ్డూను దక్కించుకున్న బాలస్వామి



కోడేరులో అమ్మవారిని ఊరేగిస్తున్న భక్తులు

బీజేపీ బలోపేతానికి కృషి



చారకొండ: బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని బీజేపీ మండల అధ్యక్షుడు చెలమోని కృష్ణ అన్నారు. శనివారం మండలంలోని సిర్సనగండ్లలో గ్రామ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. స్థానిక ఎన్నికలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రవి నాయక్, చంద్రారెడ్డి, శ్రీనివాస్, శ్రీరామ్, శ్రీపాల్ రెడ్డి, రామ్ రెడ్డి, పెద్దిరాజు, తిర్పతయ్య తదితరులు ఉన్నారు.

8న సురవరం సంస్మరణ సభ

కొల్లాపూర్: సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగత సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ ఈ నెల 8న కొల్లాపూర్‌లో నిర్వహించనున్నట్లు ఎన్మన్‌బెట్ల మాజీ సర్పంచ్ లక్ష్మణ్‌రావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సురవరం కుటుంబీకుల ఆధ్వర్యంలో పట్టణంలోని మహెబూబ్ ఫంక్షన్‌హాల్‌లో సంస్మరణ సభ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సభకు కమ్యూనిస్టు పార్టీల నాయకులతో పాటు అన్ని రాజకీయ, ప్రజాసంఘాల నాయకులను ఆహ్వానించినట్లు తెలిపారు.

సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత



పెద్దకొత్తపల్లి: మండలంలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన పావనం నిరంజన్‌కు రూ.60 వేలు, చంద్రకళ్ గ్రామానికి చెందిన పుట్ట భాగ్యమ్మకు రూ.53,500, బద్దుల సింగోటికి రూ.41,500, గడ్డం భీమమ్మకు రూ.30,500 లు సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి మంజూరయ్యాయి. శనివారం మాజీ ఎంపీటీసీ తలారిఖాజా, మాజీ కోఆప్షన్ మెంబర్ షాగాది రమేష్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. కుర్మయ్య, బండమీది పరశురామ్, సాయిబాబ, పుట్టరాజు, బద్దులకృష్ణ, గాదెశ్రీశైలం, నీలంరాజు, బాలయ్య, గుర్రాల బాలయ్య పాల్గొన్నారు.

జాలు పారుతున్న వీధులు



పెద్దకొత్తపల్లి: మండలంలోని సాతాపూర్‌లో వర్షాలకు వీధులన్ని జాలు పారడంతో ప్రజలు నడిచేందుకు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో సీసీ రోడ్లను ఏర్పాటు చేసి డ్రైయినేజీలను నిర్మించకపోవడంతో వీధులన్ని జాలుమయంగా మారి వాహనదారులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అధికారులు పట్టించుకొని గ్రామంలోని అన్ని వీధులల్లో సైడ్ కాల్వలను నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కట్టా సుధాకర్‌రెడ్డి నియామకంపై హర్షం

కందనూలు: శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులుగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్‌రెడ్డిని నియామకంపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రావు శనివారం హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శిగా మూడు సార్లు పనిచేశారని గుర్తు చేశారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని బీజేపీ నాయకులు ఆకాంక్షించారు.

పంచాయతీ ఎన్నికల నిర్వహణపై శిక్షణ



తాడూరు: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ సక్రమంగా జరిగే విధంగా అందరూ సహకరించాలని ఎంపీడీఓ ఆంజనేయులు కోరారు. శనివారం మండల పరిషత్ ఆవరణలో సంబంధిత అధికారులతో మండల ప్రత్యేక అధికారి యశ్వంతరావు అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 24గ్రామ పంచాయతీల గాను 38 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఆయా క్లస్టర్ల వారిగా బీఎల్‌ఓలకు వారంరోజులు కిందట ఓటర్ల జాబితాపై అవగాహన కల్పించామన్నారు. త్వరలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ భాగస్వాములై పకడ్బందీగా నిర్వహించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయంతి, ఆయా గ్రామాల బీఎల్‌ఓలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజిన్ సర్కార్ రావడం ఖాయం



బీజేపీలో చేరుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

అచ్చంపేట రూరల్: రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శనివారం మండలంలోని బొమ్మన్‌పల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గువ్వల సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనతికాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. అన్ని స్థానాల్లో బీజేపీ నుంచి అభ్యర్థులు పోటీలో ఉంటారన్నారు. ధర్మానాయక్, మంగ్యానాయక్, జ్యోతి, శ్రీనునాయక్, శంకర్‌మాదిగ పాల్గొన్నారు.

నష్ట పరిహారం అందించాలి



తాడూరు: ఇటీవల కురిసిన వరుస వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు భరత్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులకు పైగా కురిసిన వర్షాలకు పత్తి పంట దెబ్బతిందని వాపోయారు. ఎకరాకు రూ. 50 వేల పైగా పెట్టుబడి పెట్టి పత్తిని సాగు చేశారని కనీసం పెట్టుబడి కూడా వచ్చేటట్లు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల పంటలను పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఆయన వెంట కృష్ణయ్య, ఉష, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో మాజీ సర్పంచ్ చేరిక

ఉప్పునుంతల: మండలంలోని గువ్వలోనిపల్లి మాజీ సర్పంచు కప్పెర రాఘవులు, మాజీ ఉప సర్పంచు రేవల్లి వెంకటయ్యలు బీఆర్ఎస్‌ను వీడి శనివారం అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, విజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తి చేస్తాం

వెల్దండ: మండలంలోని పోతేపల్లిలో అసంపూర్తిగా ఉన్న సబ్‌స్టేషన్‌ను ఎస్‌ఈ నర్సింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో సబ్‌స్టేషన్ పనులు ముందుకుసాగడం లేదన్నారు. కాంట్రాక్టర్, సబ్‌కాంట్రాక్టర్ల మధ్య జరిగిన వివాదంతో పనులు ఆలస్యం అవుతున్నాయని ఆయన వివరించారు. త్వరలోనే సబ్‌స్టేషన్ పనులను పునఃప్రారంభం చేసి పూర్తి చేస్తామన్నారు. అనంతరం ఏఈ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో లైన్‌మెన్ లక్ష్మణ్, రవి, తదితరులు ఉన్నారు.

WORLD TEACHER'S DAY GREETINGS





WANTED EXPERIENCED TUTORS
(M.Sc. NURSING, B.Sc. NURSING)
WANTED EXPERIENCED DTP OPERATOR.
ADMISSIONS ARE OPEN
KRUPA MEMORIAL
COLLEGE OF NURSING
Pl.No.17,172 & 173, Balaji Nagar, Hayathnagar, Hyderabad.
MAMATHA SCHOOL OF NURSING
Pl.No.47, Kranthi Hills, Vanasthalipuram, Hyderabad.
NIMSHI SCHOOL OF NURSING
94/C, Hilly Colony, Vanasthalipuram, Hyderabad.
COURSES OFFERED
B.Sc. Nursing (4 Years)
Eligibility:
Age Limit: 17-35 years
12th/Inter passed with Science group & EMACET qualified
GNM (3 Years)
Eligibility:
Age Limit: 17-35 years
12th/Intermediate or MPHW Passed
HURRY UP!
ADMISSIONS ARE IN PROGRESS
Limited Seats
For More details Contact
MR. T.S. BABU RAO
President / Correspondent
Mamatha Educational Institutions
Ph : 9391010203, 8639683084
mamathaschoolofnsg@gmail.com
baburaotavitiki17@gmail.com
SC/ST/BC ARE ELIGIBLE FOR SCHOLARSHIP

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

ఎస్.రాజేందర్ గౌడ్, ACM - 9618066349 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083
కొల్లాపూర్ వై. కురుమూర్తి - 79979 58205
అచ్చంపేట / కల్వకుర్తి మహమ్మద్ ఫయాజ్ - 9550772550

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండంత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :

పి. మధుసూదన్ గౌడ్ : 90100 06785